ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 294 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 2 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



# ముగిసిన కేసీఆర్ విచారణ

### కేసీఆర్ వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో రికార్డ్ చేసిన అధికారులు

### నిందితుల వాంగ్మూలాల ఆధారంగా సాగిన దర్యాప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆదివారం నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), కేసీఆర్‌ను దాదాపు 4 గంటల 50 నిమిషాల పాటు విచారించింది. విచారణ అనంతరం ఆయన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నిందితులు ఇచ్చిన సమాచారం, వాంగ్మూలాల ఆధారంగా సిట్ అధికారులు కేసీఆర్‌పై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. మొత్తం విచారణ ప్రక్రియను సిట్ అధికారులు ఆడియో, వీడియో రికార్డింగ్ చేశారు. విచారణ పూర్తయిన తర్వాత సిట్ బృందం కేసీఆర్ నివాసం నుంచి వెనుదిరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారన్న ఆరోపణలపై ఈ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురిని సిట్ విచారించింది. నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగానే మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారించినట్టు తెలుస్తోంది

# దీర్ఘకాల ఆర్థిక వృద్ధికి దన్నుగా...

## రూ.53.47లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్



- వికసిత భారత్ దిశగా అడుగులు
- ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నాం
- మూడు కర్తవ్యాలు లక్ష్యంగా సాధనే లక్ష్యం
- ఆత్మనిర్భరత వల్లే 7 శాతం గ్రోత్ రేటు ఆకాంక్ష
- బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు
- కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు
- 200 పారిశ్రామిక క్లస్టర్స్ ఆధునీకరణకు చేయూత
- మూడు హైస్పీడ్ రైలు కారిడార్ల నిర్మాణం
- మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు
- 2026-27 ద్రవ్యలోటు 4.3 శాతంగా అంచనా




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

భారతదేశ ఆర్థిక ప్రయాణం స్థిరంగా సాగుతోందని, యువశక్తి కేంద్రంగా బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నామని, గ్లోబల్ మార్కెట్లతో పోటీ పడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. లోక్ సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. లోక్ సభలో 2026-27 బడ్జెట్ గురించి నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. కేంద్ర బడ్జెట్.. మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు.. కాగా.. 2026-27 ద్రవ్యలోటు 4.3 శాతంగా అంచనా వేశారు. 2027లో రూ.28.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు అంచనా వేశారు. ప్రభుత్వానికి బాసటగా నిలుస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. మూడు కర్తవ్యాలను లక్ష్యాలుగా ప్రకటించారు. ప్రజల ఆశయాలను అందుకోవడమే తమ లక్ష్యమని, ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలతో ఎన్నో కొత్త సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలియ జేశారు. ఈ బ్జడెట్ ను యువశక్తి బడ్జెట్‌గా అభివర్ణించారు. ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నామని, రైతులు, దళిత, ఆదివాసీ సమూహాలకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నారు. మూడు కర్తవ్యాలను స్ఫూర్తిగా తీసుకుని కర్తవ్యభవన్‌లో రూపొందించిన బడ్జెట్ ఇదంటూ పేర్కొన్నారు. నిర్మాణాత్మక సంస్కరణలతో ఈ కార్యవ్యాలను సాధిస్తామని, ఇది యూనిక్ బడ్జెట్ అని పేర్కొన్నారు. ఆత్మనిర్భరత వల్లే 7 శాతం గ్రోత్ ఉంటుందని అన్నారు. కర్తవ్యం1: సమ్మిళిత ఆర్థిక వృద్ధి. కర్తవ్యం 2: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం 3: సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని తెలిపారు. బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు, ఎపి, ఒడిశా, తమిళనాడు, కేరళలో గనుల కారిడార్, మూడు డెడికేటెడ్ కెమికల్ పార్క్‌ల నిర్మాణం చేపడుతామని, ప్రస్తుతమున్న ఎన్ఐపిఇఆర్ఎస్ ఆధునీకరించడంతో పాటు దేశంలో రెండు హైటెక్ టెక్నాలజీ రూమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు, దేశంలో కొత్తగా మూడు కెమికల్ రీసెర్చ్ పార్కులు, సెమీకండక్టర్ మిషన్ కోసం ..మిగతా 2లో

# 'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటైన సిట్ ఒక "సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్"
### కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులు రాజకీయ కక్షసాధింపు చర్యలేనని ఆగ్రహం
### పాలనలోని వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామా
### చట్టబద్ధం కాకపోయినా కేసీఆర్ దర్యాప్తునకు సహకరిస్తున్నారని వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**



ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది 'సిట్' (రాxు) కాదని, 'సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్' (జxు) అని ఆయన కొత్త అర్థం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల నుంచి ఫోన్‌లో ఏది చెబితే, పోలీసులు ఇక్కడ ..మిగతా 2లో

# తెలంగాణకు తీవ్ర అన్యాయం

## భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి తీవ్ర అన్యాయం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆదివారం నాడు పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన రూ.53.47 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో రాష్ట్రానికి ఆశించిన కేటాయింపులు ఏవీ దక్కలేదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ..మిగతా 2లో

### దేశ హితం, ప్రజా సంక్షేమం కోసమే
# కేంద్ర వార్షిక బడ్జెట్

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**



దేశ హితం, ప్రజా సంక్షేమం కోసమే కేంద్ర వార్షిక బడ్జెట్ అని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణకే కాదు, యావత్ దేశానికి న్యాయం జరుగుతుందన్నారు. ఇక హైదరాబాద్ మెట్రో రెండోదశ విస్తరణకు ఇప్పటికే సూత్రప్రాయంగా కేంద్రం అంగీకారం తెలిపింది ఆయన వెల్లడించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన కేంద్ర బడ్జెట్ అభివృద్ధి మంత్రమని, ప్రతి విభాగం, అన్ని రంగాలను పరిగణనలోకి తీసుకున్నారని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ..మిగతా 2లో

# దీర్ఘకాల ఆర్థిక వృద్ధికి దన్నుగా...

మొదటి పేజీ తరువాయి...

రూ.40 వేల కోట్లు, జౌళి రంగానికి కేంద్ర బ్జడెట్‌లో చేయూతనివ్వడంతో పాటు మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం చేపడుతామని నిర్మలా సీతారామన్ స్పష్టం

చేశారు. సెమీ కండక్టర్ మిషన్ 2.క్ష ప్రారంభిస్తామని, త్వరలో నేషనల్ ÷బైర్ స్కీమ్ ప్రారంభం, టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి కొత్త పథకం, దేశంలో కొత్త మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు చేయడంతో పాటు ఖాదీ, హ్యాండ్లూమ్, హస్తకళల ప్రోత్సాహానికి పథకం ఏర్పాటు చేస్తామని, అత్యంత నాణ్యత కలిగిన క్రీడా వస్తువుల తయారీకి పథకం ఉంటుందని, 200 పారిశ్రామిక క్లస్టర్స్ ఆధునీకరణకు చేయూతనిస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు కేటాయించడంతో పాటు ఎస్‌ఎంఇ రంగానికి రూ.10 వేల కోట్లు ఇస్తామని, మైక్రో సెక్టార్‌కు రూ.2 వేల కోట్లు ఇస్తామని, ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు ఇస్తామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. నగరాలే దేశ గ్రోత్ ఇంజిన్లు అని, రెండో, మూడో స్థాయి నగరాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పాట్నా, వారణాసిల్లో షిప్ రిపేర్ ఎకోసిస్టమ్, ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్ల అభివృద్ధితో పాటు ముంబై- పుణెళి, పుణెళి-హైదరాబాద్, హైదరాబాద్- చెన్నై రూట్లలో హైస్పీడ్ రైల్ కారిడార్లు నిర్మించడంతో పాటు ఢిల్లీ- వారణాసి, వారణాసి-సిలిగురి మార్గాల్లో హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దేశంలో ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంచి సుస్థితర ఆర్థికాభివృద్ధి సాధించడం. మొదటి కర్తవ్యంలో భాగంగా ఈ ఆరు రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. ఏడు వ్యూహాత్మక, నిర్దేశిత రంగాల్లో ఉత్పాదతకను వేగవంతం చేయడం, పారిశ్రామిక రంగాన్ని పునరుజ్జీవింపజేయడం వంటివి ప్రధానంగా ప్రస్తావించారు. వికసిత్ భారత్ థీమ్‌గా బడ్జెట్ ఉందన్నారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ మాదిరిగా



తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉపాధి, వృద్ధిని ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం ఎంతో చేసిందని నిర్మలా సీతారామన్ అన్నారు. 2025లో 350కి పైగా సంస్కరణలు ప్రారంభించినట్లు చెప్పారు.కొన్ని వస్తువులకు పన్నుల మినహాయింపులు, తగ్గింపును ప్రకటించారు. దీంతో పలు వస్తువుల ధరలు తగ్గనున్నాయి. మరికొన్ని వస్తువుల ధరలు మాత్రం మరింత పెరగనున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు బలమైన ఊతం. దీర్ఘకాలిక ఇంధన భద్రత, స్థిరత్వం వంటివి ప్రతిపాదించారు. టెక్ టూల్ రూమ్స్ ఏర్పాటు, పరిశ్రమలకు విద్యాసంస్థల అనుసంధానం

మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు. 5 సూత్రాలతో ప్రత్యేక కార్యక్రమం. టెక్స్‌టైల్ రంగం కోసం వచ్చే ఐదేళ్లకు రూ.10వేల కోట్లు. జౌళి ఉత్పత్తుల అంతర్జాతీయ బ్రాండింగ్ కోసం ప్రత్యేక కార్యాచరణ రూ.10వేల కోట్లతో వచ్చే ఐదేళ్లకు బయో ఫార్మా శక్తి పథకం. ఫార్మా విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో మూడు కొత్త విద్యా సంస్థల స్థాపన. రెడో కర్తవ్యం.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు, వారి శక్తి సామర్థ్యాలను పెంపొందించి సుసంపన్న భారత్ దిశగా అడుగులు వేసేలా భాగం చేయడం. ఈ దిశగా ఇప్పటికే అడుగులు పడినట్లు తెలిపారు. గత పదేళ్ల కాలంలో దేశంలో స్థిరమైన ప్రభుత్వం, సంస్కరణల కారణంగా సుమారు 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడించారు. ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో మెడికల్ టూరిజం సర్వీసులు. ఐదు రీజినల్ మెడికల్ హబ్స్ ఏర్పాటు. ఆయుష్ కేంద్రాల అప్‌గ్రెడేషన్, సంప్రదాయ వైద్య పరిశోధనకు జామ్‌నగర్‌లో పరిశోధన కేంద్రం ఏర్పాటు. ప్రైవేటు రంగంలో పశు వైద్య, డయాగ్నస్టిక్స్ ఏర్పాటుకు ప్రోత్సాహం. యువత కోసం వైద్య రంగంలో కొత్త కోర్సుల ఏర్పాటు. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్ రంగాలకు చేయూత. నేషనల్ డిజిటల్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు. ఖేలో ఇండియా మిషన్‌లో భాగంగా క్రీడాభివృద్ధి. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ విజన్‌తో దేశంలోని ప్రతి కుటుంబం, వర్గం, మతం, రంగానికి వనరులు, సదుపాయాలు, అవకాశాలను అందిస్తూ అభివృద్ధిలో అర్థవంతమైన భాగస్వాములుగా చేయడం. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం.

దివ్యాంగుల కోసం దివ్యాంజన్ కౌశల్ యోజన, దివ్యాంగ్ సహకార యోజన. మానసిక వ్యాధుల చికిత్సకు రాంచీ, తేజ్‌పుర్‌లలో నేషనల్ మెంటల్ హెల్త్ ఇనిస్టిట్యూట్ అప్‌గ్రెడేషన్. భారత్ విస్తార్ (వర్చువల్ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ టు యాక్సిస్ అగ్రికల్చర్ రిసోర్స్) వ్యవసాయ రంగానికి కృత్రిమ మేధను అనుసంధానం చేయడం ద్వారా ఉత్పత్తి పెంపు, మదింపు చేసి, రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకునేలా ప్రోత్సహించడం

తూర్పు ప్రాంతంలోని 5 పూర్వోదయ రాష్ట్రాల పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, ఇందు కోసం 4వేల ఇ-బస్‌ల అందించటం. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అస్సాం, మణిపూర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో బుద్దిస్ట్ సర్క్యూట్ అభివృద్ధి.మొదటి రెండు కర్తవ్యాలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తే, మూడో కర్తవ్యం ద్వారా 2047 నాటికి సమగ్రాభివృద్ధితో వికసిత్ భారత్‌గా మారడానికి మార్గాన్ని సుగమం చేస్తుందని బడ్జెట్ ప్రసంగం సందర్భంగా నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# దేశ హితం, ప్రజా సంక్షేమం కోసమే కేంద్ర వార్షిక బడ్జెట్

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. ఆర్థిక మంత్రికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర బడ్జెట్ 2026-27 భారతదేశ యువత, మహిళలు, రైతులను ప్రోత్సహిస్తూ.. ఆర్థిక వృద్ధి, జాతీయ అభివృద్ధిలో భాగం చేశారన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఈ బడ్జెట్‌ను సమర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు నిర్ణయాత్మక అడుగులు వేస్తున్నందుకు, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని ఆయన అన్నారు.మూడు లక్ష్యాల నుండి ప్రేరణ పొందిన ఈ బడ్జెట్, సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి కోసం బలమైన, స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను తెలియజేస్తుందని ఆయన అన్నారు. ఈ మూడు లక్ష్యాలలో వేగవంతమైన, స్థిరమైన ఆర్థిక వృద్ధిని కొనసాగించడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, అందరికీ వనరులు, అవకాశాలను మెరుగుపరిచేలా ఉందన్నారు. ఇది సహకార సమాఖ్యవాదాన్ని బలోపేతం చేస్తుందన్నారు. దేశ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా రాష్ట్రాలకు అధికారం ఇస్తుందని ఆయన అన్నారు. దేశంలో మౌలికవసతులకు పెద్దపీట వేస్తూ.. రక్షణ రంగాన్ని మరింత శక్తివంతం చేసుకుంటూ.. రైల్వే, ఫార్మా, అగ్రికల్చర్, మహిళా సంక్షేమం వంటి అనే అంశాలకు ఈ బడ్జెట్ లో పెద్దపీట వేశారన్నారు. బడ్జెట్‌లో విదేశీ పెట్టుబడులు, ఐటీ, క్రిటికల్ మినరల్ సెక్టార్‌లో, టాక్స్ విషయంలోనూ చాలా సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఇది రిఫామ్స్ ఎక్స్ ప్రెస్ బడ్జెట్. తాత్కాలికంగా లబ్ధి చేకూర్చడం కంటే.. దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన బడ్జెట్ అని కిషన్ రెడ్డి అన్నారు. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. భారత్ మాత్రం అన్ని రాష్ట్రాలను కలుపుకుంటూ వికసిత భారతనిర్మాణం దిశగా దూసుకెళ్తోంది. ఈ బడ్జెట్ దేశాభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ అని పేర్కొన్నారు. సుస్థిరమైన ఆర్థిక ప్రగతి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భవిష్యత్ తరాల్లో నమ్మకాన్ని కలిగించే బడ్జెట్. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా వేస్తున్న తొలి అడుగు ఈ బడ్జెట్. తెలంగాణ రాష్ట్రానికి ఈ బడ్జెట్ అనేక రకాలుగా మేలుచేస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి 2025-26 ఆర్థిక సంవత్సరంలో.. పన్నుల వాటాగా రూ.29,280 కోట్లు రాగా.. అది 2026-27 సంవత్సరానికి 13.5% పెరుగుదలతో.. రూ.33,180 కోట్లు కేటాయించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దేశంలో 7 హైస్పీడ్ రైల్ కారిడార్స్ ప్రకటిస్తే.. అందులో మూడు హైదరాబాద్-పుణే, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై ఉన్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచే ప్రారంభం అవుతున్నాయి. ఇది మనమంతా గర్వించాల్సిన విషయమన్నారు. రింగ్ రోడ్డు, ఐటీ, బయోఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల అభివృద్ధిలో దూసుకుపోతున్న హైదరాబాద్ నగరానికి.. మూడు హై స్పీడ్లు రావడం మరింత లాభం చేకూర్చుతుందని మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ బడ్జెట్‌లో ప్రకటించిన బయోఫార్మా ాానాాఖు× (స్ట్రాటజీ ఫర్ హెల్త్ కేర్ అడ్వాన్స్‌మెంట్ త్రూ నాలెడ్జ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) కార్యక్రమం ద్వారా ఫార్మా కేపిటల్ గా, వ్యాక్సిన్ క్యాపిటల్ గా ఉన్న మన హైదరాబాద్ నగరానికి చాలా మేలు జరగనుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. బల్క్ డ్రగ్స్ అయినా, ఫార్ములేషన్ అయినా, వ్యాక్సిన్ రంగం అయినా.. హైదరాబాద్ నగరానికి మేలు జరుగుతుందన్నారు. దీని ద్వారా బయోలాజిక్స్, బయోసిమిలర్స్ (అడ్వాన్స్‌డ్ మెడిసిన్స్) ఉత్పత్తి దేశీయంగా పెరుగుతుంది. దీంతో.. 'గ్లోబల్ బయోఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్ హబ్'గా భారతదేశం ఎదగడంలో హైదరాబాద్ కీలకపాత్ర పోషించేందుకు వీలుకలుగుతుందన్నారు.

దేశవ్యాప్తంగా వికసిత్ భారత్ రూరల్ అజీవికా మిషన్ -- గ్రామీణ్ (ఎదీ +=ాావీ +)కి సంబంధించిన నిధులు పెరిగాయి. ఎరువుల సబ్సిడీకి నిధులు గతంతో పోలిస్తే సుమారు రూ.7 వేల కోట్లు అదనంగా కేటాయించింది. మొత్తం రూ.1.26 వేల కోట్లు




ఎరువుల సబ్సిడీ కోసం కేటాయించింది. ఇందులో సింహ భాగం తెలంగాణకే కేటాయించామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ బడ్జెట్లో వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేశారు. టెక్స్-ఇకో కార్యక్రమం ద్వారా.. టెక్స్‌టైల్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీకి తగ్గట్లుగా భారతీయ వస్త్ర పరిశ్రమ ఎదిగేందుకు కేంద్రం సహకరించనుంది. ఇందులో భాగంగా వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

కోర్సుల్లో ఉన్నత విద్య చదువుతున్న.. యువతులకు.. ల్యాబ్, క్లాసెస్ కారణంగా.. ఇళ్లకు దూరంగా ఉండి చదివే వారికి ఇబ్బంది అవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని.. ప్రతి జిల్లాకు ఒక గర్ల్స్ హాస్టల్ నిర్మించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలోని 33 జిల్లాలకు ఒక్కో గర్ల్స్ హాస్టల్ రానుంది. భారతదేశం ప్రపంచ ఐటీ సెక్టార్‌లో నెంబర్ వన్ స్థానంలో ఉంది. మరీ ముఖ్యంగా మన హైదరాబాద్.. దేశ ఐటీ సెంటర్ గా ఉంది. అందుకే ఈ రంగానికి మరింత ఊతమిచ్చేందుకు.. సేఫ్ హార్బర్ మార్జిన్ నిబంధనల్లో మార్పులు తీసుకొచ్చిందని మంత్రి వెల్లడించారు.

మునిసిపల్ బాండ్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించిన కేంద్ర మంత్రి, హైదరాబాద్ వంటి నగరంలో వెయ్యి కోట్లకన్నా ఎక్కువ విలువైన మునిసిపల్ బాండ్స్ ను రైజ్ చేయగలిగితే.. దీనికి కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.100 కోట్ల ప్రోత్సాహకాన్ని ఇస్తుందని తెలిపారు. తెలంగాణలో దాదాపు 32 పట్టణాలకు ాావీ=ఖు కింద ప్రస్తుతం ఇస్తున్న రూ. 200 కోట్ల ప్రోత్సాహక పథకం కొనసాగనుందన్నారు. రైల్వేల మౌలికవసతుల విషయంలోనూ.. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక వ్యూహంతో పనిచేస్తోంది. గతేడాది రూ.2.51 లక్షల కోట్లున్న రైల్వే బడ్జెట్ ను 10% పెంచి.. రూ.2.77 లక్షల కోట్లకు పెంచింది. దీని వల్ల.. రైల్వేల్లో కొత్త లైన్లు, సరికొత్త మౌలికవసతుల కల్పన తదితర అంశాల్లో మరింత పురోగతి సాధ్యం కానుంది. 42 రైల్వే స్టేషన్స్ రీమోడలింగ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో 3 హైస్పీడ్ రైళు వస్తున్నాయి. తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ ను మరింత పెంచుకుంటామని మంత్రి పేర్కొన్నారు. డేటా సెంటర్లలో అవసరమైన క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు మద్దతివ్వడం, ఇందులో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం నడుంబిగించింది. ఏ విదేశీ కంపెనీ అయినా.. భారతీయ డేటా సెంటర్ల సర్వీసెస్ వాడితే.. ఆ కంపెనీకి.. 2047 వరకు టాక్స్ హాలిడేను ప్రకటించారు. దీని వల్ల భారతదేశంలోని డేటాసెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం సాధ్యమవుతుంది. డేటా సెంటర్ల సర్వీసు ఉపయోగించుకునేందుకు విదేశీ కంపెనీలు పెరుగుతాయి. ఇప్పటికే వివిధ వీచీజలు హైదరాబాద్, విశాఖపట్టణం, బెంగళూరుల్లో డేటాసెంటర్లు ఏర్పాటుచేస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇది మరింత పెరుగుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. మీావీజుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.10వేల కోట్ల బడ్జెట్ ను ప్రకటించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ గ్రోత్ ఫండ్ ద్వారా.. తెలంగాణలో ఉన్న 38 లక్షల మీావీజులకు కూడా మేలు జరగనుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఖర్చు పెట్టుకునే నిధులపైన పన్నును 5% నుంచి 2%కు తగ్గించారు. ఈ బడ్జెట్ భవిష్యత్ తరాలకు మేలు జరిగే విధంగా రూపొందించిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి.. ఎన్నికలకోసం రూపొందించిన బడ్జెట్ కాదన్నారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ కోసం.. ఈ బడ్జెట్లో వీ=ూ, మెట్రో ప్రాజెక్టులకు.. దాదాపు రూ.28,740 కోట్లు కేటాయించారన్నారు. పట్టణాభివృద్ధి శాఖ వద్ద.. మెట్రో నిర్మాణంకోసం కేంద్ర ప్రభుత్వ వాటా ఇచ్చేందుకు తగినన్ని నిధులున్నాయి. ముందుగా హైదరాబాద్ మెట్రోపై.. రాష్ట్ర ప్రభుత్వం ఓ స్పష్టత తెచ్చుకుని, ాడు తో విలీనంపై ఏర్పాటుచేసిన కమిటీ చర్చలను పూర్తిచేసి త్వరగా నిర్ణయం తీసుకోవాలి. ఇవన్నీ లావాదేవీలను పూర్తిచేసుకుని వచ్చిన తర్వాత.. సరైన ఖ్రూ= సమర్పిస్తే.. దానికి తగ్గట్లుగా కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి వివరించారు. ఇది దేశవ్యాప్తంగా ఉపాధి కల్పనను ప్రోత్సహించే బడ్జెట్. వ్యవసాయంతో కమర్షియల్ క్రాప్స్ ను ప్రోత్సహించడం, మహిళలను ప్రోత్సహించడం ఇవన్నీ ఉపాధి అవకాశాలను పెంచడమే. గ్రామీణ స్థానిక సంస్థలు, పట్టణ స్థానిక సంస్థలకు ఈ బడ్జెట్లో నిధులు పెరిగాయన్నారు.

క్రిటికల్ మినరల్స్ విషయంలోనూ.. ఎనర్జీ, మినరల్ సెక్యూరిటీ కోసం చాలా నిర్ణయాలు తీసుకున్నారు. ఒడిశా, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుకుంటూ.. రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రేర్ ఎర్త్, క్రిటికల్ మినరల్స్ ఎక్స్ ప్లొరేషన్, ప్రాసెసింగ్ కోసం.. ఈ కారిడార్ ఎంతో ఉపయుక్తం కానుంది. క్రిటికల్ మినరల్స్ పై మనం 98% దిగుమతులపై ఆధారపడుతున్నాం. దీన్ని తగ్గించుకుని ఆత్మనిర్భరత సాధించేందుకు ఈ నిర్ణయం ఎంతో ఉపయుక్తం కానున్నట్లు మంత్రి వివరించారు.

ఇదిలావుంటే, ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పటికే రెండేళ్లకు పైగా ఆలస్యమైంది. సీరియల్ లాగా సాగదీస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కవిత తన భర్త ఫోన్ ట్యాప్ అయిందని ఆరోపణ చేసింది. హైకోర్టు జడ్జీల ఫోన్లు ట్యాప్ అయ్యాయని అన్న సందర్భంలో.. ఎవరు చేశారనే దానికన్నా.. ప్రభుత్వం ద్వారా జరిగిందనేది వాస్తవం. వారు, వీరు అని తేడా లేకుండా.. అందరి ఫోన్లు ట్యాప్ అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో అఫిడవిట్ ఇచ్చింది. చట్టం తన పని తాను చేసుకుపోవాలని కిషన్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతికి కొమ్ముకాస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. రెండు పార్టీలపై ప్రజల్లో విశ్వాసం పోయింది. తెలంగాణ ప్రజలు.. ఈ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారన్నారు.

కేసీఆర్ కుటుంబం డబ్బుల వాటాకోసం కొట్టుకుంటుంటే.. రేవంత్ సర్కారులో మంత్రులు డబ్బుల వాటాకోసం కొట్లాడుకుంటున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉద్యోగులకు ఇవ్వలేని దుస్థితి తెలంగాణలో ఉందన్నారు. తెలంగాణకు రూ.51వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో.. బీజేపీ మంచి ఫలితాలను

## 'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి...

అదే పాటిస్తున్నారని ఆరోపించారు. సిట్ స్వతంత్రంగా పనిచేయడం లేదని, సీఎం కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారమే నడుచుకుంటోందని, "సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్" అన్నట్లుగా వారి వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో పరాకాష్ఠ అని హరీశ్ రావు అభివర్ణించారు. ఈ నోటీసుల వెనుక చట్టం లేదని, కేవలం సీఎం రేవంత్ రెడ్డి అహంకారం, రాజకీయ ప్రతీకారం మాత్రమే ఉన్నాయని ధ్వజమెత్తారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన నేతకు కనీస మర్యాద ఇవ్వకుండా, ఆయన నివాసం ఎక్కడ ఉందో రాష్ట్రమంతటికీ తెలిసినా, నందినగర్‌లోని ఇంటి గోడకు నోటీసులు అంటించడం కాంగ్రెస్ ప్రభుత్వ చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.పాలన చేతకాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజా సమస్యలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఈ సిట్ డ్రామా ఆడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. వరుస కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చరిత్రను సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు చట్టబద్ధం కానప్పటికీ, అనుసరించిన విధానం రాజ్యాంగ విరుద్ధమైనప్పటికీ.. కేసీఆర్ ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా, భారత పౌరుడిగా దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నారని హరీశ్ రావు స్పష్టం చేశారు. అయినప్పటికీ పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్నారని, గజ్వేల్ నుంచి హైదరాబాద్ వరకు వేలాది మందిని మోహరించి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వారిని ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రైతుల కష్టాలు, యువత ఉద్యోగాలు, పింఛన్ల పెంపు వంటి అంశాలను గాలికొదిలి, ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శించారు.

## తెలంగాణకు తీవ్ర అన్యాయం

మొదటి పేజీ తరువాయి...

మంత్రులు, ఎంపీలు పలుమార్లు ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రిని కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని భట్టి మీడియాకు తెలిపారు. మూసీ నది ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ నగర అభివృద్ధి, మెట్రో రైల్ విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులకు నిధులు వస్తాయని ఆశించామని, కానీ కేంద్రం మొండిచెయ్యి చూపిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఫార్మా హబ్‌గా గుర్తింపు పొందిందని, కరోనా సమయంలో భారత్ బయోటెక్ ప్రపంచానికే వ్యాక్సిన్లు అందించిందని గుర్తుచేశారు. అయినా ఫార్మా హబ్ కార్యక్రమాల్లో తెలంగాణకు చోటు దక్కకపోవడం దారుణమన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగానికి బడ్జెట్‌లో రూ.40,000 కోట్లు కేటాయించినా, ఇప్పటికే అభివృద్ధి చెందిన హైదరాబాద్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆడియో-వీడియో, గేమింగ్, కామిక్స్‌కు కేంద్రమైన హైదరాబాద్‌ను కాదని, 'ఆరెంజ్ ఎకానమీ' కార్యకలాపాలను ముంబైకి తరలించడం అన్యాయమని అన్నారు. అంతేకాకుండా, టూరిజం, మెడికల్ హబ్, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి రంగాల్లోనూ తెలంగాణను విస్మరించారని ఆరోపించారు. సెమీకండక్టర్ యూనిట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధానిని కోరినా, ఆ ప్రాజెక్టులను ఇతర రాష్ట్రాలకు కేటాయించి తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిందని భట్టి విమర్శించారు.

# రాజకీయ పార్టీలు పద్మశాలిలకు ప్రాతినిధ్యం కల్పించాలి

లేదంటే స్వతంత్రులుగా తమ శక్తి ఏమిటో చాటుతామని ప్రకటించిన రాజేంద్రనగర్ జేఏసీ.

జేఏసీ ఆధ్వర్యంలో మార్కండేయనగర్ లో జరిగిన రాజకీయ చైతన్య సభకు అనూహ్యస్పందన.

**ముఖా ముఖి సమావేశం - సామూహిక భోజనాలతో సందడి చేసిన పద్మశాలిలు.**



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 1(ప్రభాత ఉదయం) ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో పద్మశాలీల సంఘటిత శక్తిని చూసి రాజకీయ పార్టీలు పిలిచి టికెట్ ఇవ్వాల్సిందేనని రాజేంద్రనగర్ పద్మశాలి జేఏసీ స్పష్టం చేసింది. జన బలం మాది, గెలిపించే ఓట్ల సంఖ్య మాదే అయినప్పుడు పద్మశాలి నాయకత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత తమదేనని తీర్మాణించారు. గ్రేటర్ హైదరాబాద్ లో వార్డులు విలీనం, పునర్విభజనలో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ రెండుగా ఏర్పడుతున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం మార్కండేయనగర్ లో 'రాజకీయ చైతన్యం - పోటీకి పద్మశాలి సంసిద్ధత' పై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధుల బృందం అందరి అభిప్రాయాలు సభా ముఖంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాజకీయంగా పద్మశాలిలలో మరింత చైతన్యం తీసుకురావడానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు. మెజారిటీ ప్రజలుగా, ఓటర్లుగా ఉన్న తమ సామాజిక వర్గం నుంచి రానున్న ఎన్నికల్లో పోటీ చేసే వారికి తమ సంపూర్ణమద్దతు ప్రకటించారు. అందుకోసం త్వరలో కోర్ కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు బస్తీల వారిగా సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రధానంగా వివిధ రాజకీయ పార్టీలలో నాయకులుగా కొనసాగుతున్న వారికి ఆయా పార్టీలు స్వతహాగా టికెట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్వతంత్రులుగా పద్మశాలి శక్తి ఏమిటో చూపక తప్పదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మార్కండేయనగర్ పద్మశాలి సంఘం ప్రతినిధులు గద్దె క్రిష్ట, ఏర్వ సత్యనారాయణ, కోట జగదీష్, మునగపాటి విష్ణు, విడెం రమేష్, గద్దె యాదగిరి, కోట శ్యామ్ కుమార్ తోపాటు జేఏసీ నాయకులు మునగపాటి వెంకటేష్, సంకూరి జయప్రకాష్, మసున వెంకటేష్, పులిజాల వివేకానంద, బొల్ల శ్రీనివాస్, గంజి వెంకటేష్, కాశిగారి యాదగిరి, కొక్కుల దత్తు, కొంపల్లి జగదీష్, బొల్ల నరేందర్, ఉస్కెమూరి శ్రీనివాస్, కైరంకొండ శంకర్, బొల్ల వెంకటేష్, యంజాల మహేష్ రాజ్, రాధాక్రిష్ట, గంజి లాలీశ్వర్,మ్యాకం ఈశ్వర్, సిరిసాల నారాయణ, కోట పవన్ కుమార్, దొంతరాజు, కాశిగారి వెంకటేష్, వర్కాల చందు, శిరందాసు నరెందర్, పల్లాటి నర్సింహా, పిసికే భాస్కర్, సంకూరి శ్రీకాంత్, గంజి రాజు, రావుల నవీన్, గుత్తి మల్లేష్, శిరందాసు ప్రభాకర్, సిద్రాల రాజు, గంజి నరేష్, బాస క్రిష్ణ, గంజి తిరుపతయ్య, యాదగిరి భాస్కర్, కర్నాటి శ్రీనివాస్, మూశం నరేష్, గంజి ధనంజయ్, కెంచె వెంకటేష్, జి. వినోధ్, భరత్ తో పాటు మహిళ ప్రతినిధులు గంజి పద్మమ్మ, పగిడిమర్రి ఉమాదేవి, కైరంకొండ లలిత, బోనకుర్తి కళావతి, గంజి ధనలక్ష్మీ, గుర్రం నివేధిత, గుర్రం సుగుణ, దువ్వ మంగమ్మ, మసున కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



రమాకాంత్ నాయక్




ధీరజ్

## గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న ఇద్దరు అరెస్ట్

**బుద్వేల్, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

: అత్తాపూర్ పిల్లర్ సెంబర్ 140 వద్ద గంజాయి కలిగి ఉన్న ఓ వ్యక్తితో పాటు కొనుగోలు చేస్తున్న మరో వ్యక్తిని రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి కిలో గంజాయి, మూడు సెల్ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. రాజేం ద్రనగర్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... ఒడిస్సా కు చెందిన రమాకాంత్ నాయక్ ఒక సంచిలో కిలో గంజాయి తీసుకువచ్చి హైదర్ గూడ వద్ద విక్రయిసు బిన్నాడు. అతని వద్ద ధీరజ్ అనే యువకుడు కొనుగోలు చేస్తుండగా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ధీర్జజ్ కు పరీక్ష లు చేయగా డ్రగ్ తీసుకున్నట్లు తేలిందన్నారు. వారి నుంచి కిలో గంజాయి, మూడు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు

## ఓబీసీ సెల్ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు సన్మాణం

**బుద్వేల్, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా ఉన్న వీర్లపల్లి శంకర్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ గా నియమించడం సంతోషకరమని రజక అభివృద్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమీది హరినాథ్, గ్రేటర్ కార్యదర్శి పెండ్యాల శ్రీధర్ లు అన్నారు. రజక సామాజిక వర్గానికి చెందిన వీర్లపల్లి శంకర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. అదే సమయంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన నాయకత్వంలో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీర్లపల్లి శంకర్ ను కలసిన వారిలో రజక సంఘం నాయకులు మహేందర్, శ్రీనివాస్, శంకర్ లు ఉన్నారు.



హైదర్ గూడ చౌరస్తాలో రాస్తా రోకో చేసి ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు



శివరాంపల్లి చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్, సదాల వెంకట్ రెడ్డి తదితరులు

### మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో

# బీఆర్ఎస్ నాయకుల నిరసనలు

**బుద్వేల్, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం):**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాదించడానికి ముందు ండి నడిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఫోన్ ట్యాపింగ్ కేసుల పేరుతో సిట్ విచారణ కు పిలుపునివ్వడాన్ని నిరసిస్తు ఆదివారం రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి, కాటేదాన్, హైదర్ గూడ డివిజన్ల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకోలు, ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చెట్టిగారి నరేందర్ రావు అధ్వర్యం లో హైదర్ గూడ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి , గొల్ల సుమలత, శ్రీనాథ్ రెడ్డి, ఎం ప్రీతమ్, చెట్టిగారి హరీశ్, సదానంద్, అజయ్, క్రిష్ణారావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ డివిజన్ లో..

అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వనం శ్రీరాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన, ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బంగి శ్రీనివాస్, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ డివిజన్ లో...

రాజేంద్రనగర్ డివిజన్ పీడీపీ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వాహనాల రాకపోకలను సంబింప చేశారు. ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్, ఆ పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఎడ్లకాడి సూర్యం, రజనీకాంత్ గౌడ్, సదాల వెంకట్ రెడ్డి , పుంజాల సాయిగౌడ్, బద్దం శ్రీకాంత్ రెడ్డి, బి. నరేందర్, పి.జీవన్ దాస్, సదాల శ్రీనివాస్ రెడ్డి , సూర్యప్రకాశ్ రెడ్డి, జగన్, శ్రీనివాస్, వీర్లపల్లి నవీన్, పి.మనోహార్, కోరని రవీందర్, ముక్రమ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లలో :

మైలార్దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలియజేశారు. తెలంగాణ సాదించిన కేసీఆర్ కు సిట్ పేరుతో ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం లో నివాసం ఉంటున్న కేసీఆర్ ను అక్కడ కాకుండ నగరంలోని నందినినగర్ లో విచారణ కు పిలవడం బాధాకరమన్నారు. నిరసన కార్యక్రమంలో నాయకులు అక్కెం రాఘవేం దర్ యాదవ్, బండ రాజేశ్ యాదవ్, కొంపల్లి జగదీశ్, నోముల రాము యాదవ్, లక్ష్మీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



పీడీపీ చౌరస్తాలో రాస్తా రోకో చేస్తున్న పోరెడ్డి ధర్మారెడ్డి, తదితరులు



ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కొలన్ సుభాష్ రెడ్డి, చెట్టిగారి నరేందర్ రావు తదితరులు

సిట్ విచారణను

# రాజకీయ వేధింపులుగా చిత్రీకరించడం బీఆర్ఎస్ నాటకం:

**డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ లకావత్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01(ప్రభాత ఉదయం):**



చట్టపరమైన సిట్ విచారణలను రాజకీయ వేధింపులుగా చూపిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం బీఆర్ఎస్ పార్టీ చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ లకావత్ ఆదివారం తీవ్రంగా విమర్శించారు.

జనగామలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసనలపై స్పందించిన ఆమె మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో జరిగిన అనేక అక్రమాలు, అవినీతి ఆరోపణలపై విచారణ జరగడం సహజ ప్రక్రియ అని, చట్టం ముందు ఎవరైనా సమానమేనని స్పష్టం చేశారు. దాన్ని రాజకీయ వేధింపులుగా చూపించడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని అన్నారు.

**బీఆర్ఎస్ అవినీతి ముసుగుకు నిరసనలు ఒక కవచం**

పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, వేల కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు విచారణల భయంతో రోడ్డెక్కుతున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఒక్క మాట మాట్లాడని వారు, తమపై కేసులు వస్తేనే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని చెప్పడం హాస్యాస్పదమన్నారు.

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు**

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా వాస్తవాలను పక్కన పెట్టి భావోద్వేగ రాజకీయాలు చేయడం దురదృష్టకరమని ధన్వంతి విమర్శించారు. సిట్ విచారణలు కోర్టు పర్యవేక్షణలో, చట్టపరంగా జరుగుతున్నాయని తెలిసిన, ప్రజల్లో భయాందోళనలు సృష్టించేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యమన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకతకు కట్టుబడి ఉంది**

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పారదర్శక పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వ కాలంలో జరిగిన ప్రతి అంశం చట్టపరంగా పరిశీలించబడుతుందని ఆమె తెలిపారు. నేరం చేయనివారికి భయం అవసరం లేదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాల్ని మానుకుని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్ సూచించారు.




రాజేంద్రనగర్ లోని ఎన్ ఐ ఆర్ డీ పీ ఆర్

## కేంద్ర వార్షిక బడ్జెట్‌లో ఎన్ఐఆర్డీపీఆర్‌కు మొండి చెయ్యి

**బుద్వేల్, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

2026-27 వార్షిక బడ్జెట్ లో రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) సంస్థ కు మళ్లీ నిరాశే ఎదురైంది. 200 మంది ఉద్యోగులు, ఫెన్షనర్లు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే ఈ సంస్థకు సంవత్సరానికి రూ.80 కోట్లను ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో కేటాయించేవారు. గత సంవత్సరం బడ్జెట్ లో ఆ నిధులను కేటాయించలేదు. ఎన్ఐఆర్డీపీఆర్ స్వంతంగా గ్రామీణాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకుని జీత భత్యాలతో పాటు సంస్థ నిర్వాహణ ను చూసుకోవాలని చెప్పింది. దీంతో ఎన్ఐఆర్డీపీఆర్ ఉద్యోగులు, ఫెన్షనర్లు, వారి కుటంబ సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. దీంతో 2025వ సంవత్సరంలో గ్రామీణాభివృద్ధిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ లో ఉన్న 10 మంది పార్లమెంటు సభ్యుల బృందం సంస్థ ను సందర్శించి ఉద్యోగుల, ఫెన్షనర్ల అభిప్రాయాలను సేకరించింది. దీంతో 2026వ వార్షిక బడ్జెట్ లో నిధుల కేటాయింపు ఉండబోతుందని ఉద్యోగులందరు ఆశించారు. అయితే ఆదివారం వెలువడిన కేం ద్ర వార్షిక బడ్జెట్ లో ఎన్ఐఆర్డీపీఆర్ కు మొండి చెయ్యే ఎదురైంది. ఉద్యోగులు నిరాశ కు గురైనారు. గత సంవత్సరంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇంత వరకు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఆర్డీపీఆర్ కు గ్రామీణాభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్ లో నిధుల కేటాయింపు ఉండబోతుందని ఉద్యోగులందరు ఆశించారు. అయితే ఆదివారం వెలువడిన కేం ద్ర వార్షిక బడ్జెట్ లో ఎన్ఐఆర్డీపీఆర్ కు మొండి చెయ్యే ఎదురైంది. దీంతో ఉద్యోగులు నిరాశ కు గురైనారు. గత సంవత్సరంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇం త వరకు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఆర్డీపీఆర్ కు గ్రామీణాభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కోరుతున్నారు.

# నడిగడ్డ ప్రజల ఆరాధ్య దైవం జమ్ములమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు







## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, జ్యోతి దంపతులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 1(ప్రభాత ఉదయం)**

మాఘ శుధ పౌర్ణమిని పురస్కరించుకుని గద్వాలలోని శ్రీజమ్ములమ్మ మరియు పరశరామస్వామి జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీజమ్ములమ్మ, పరశరామస్వామి వారిని దర్శించుకునేందుకు కర్ణాటక, మహారాష్ట్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు.

**పట్టు వస్త్రాలు సమర్పించిన గద్వాల ఎమ్మెల్యే దంపతులు**

గద్వాలలోని శ్రీ జమ్ములమ్మ,పరశరామస్వామి దేవాలయంలో మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించు ఉత్సవాల సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బండ్ల జ్యోతి దంపతులు.. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో గద్వాల ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరశురాముడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వైభవంగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని రకాలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు, రైతులు అష్టైశ్వర్యాలు, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నేటి నుంచి ప్రతి మంగళవారం శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తూ శుభకార్యాలకు ముందు అమ్మవారికి పూజలు నైవేద్యాలు వేసి పనులను ప్రారంభించడం ఇక్కడ భక్తుల సంప్రదాయం అంతేకాకుండా వర్షాకాల ఆరంభంలో విత్తనాలు వేసి సమయంలో రైతులు అమ్మవారిని కొలిచి విత్తనాలు వేయడం వారికి మంచి పంటలు పండి అమ్మవారిని అనుగ్రహం ఉండాలని కోరారు.భవిష్యత్తులో శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఒక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు , ఈవో పురేందర్, ఆలయ కమిటీ డైరెక్టర్స్ చంద్రశేఖర్, వెంకటేష్, మాజీ డైరెక్టర్ అభిలాష్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శివస్వాముల పడిపూజ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 1(ప్రభాత ఉదయం)**

కేటిదొడ్డి మండలం పరిధిలోని కొండాపురం గ్రామంలో ఆదివారం శివ స్వాముల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. శివ ఆధ్వర్యంలో శివలింగానికి రుద్రాభిషేకం, గణపతి పూజా, సహస్రనామావళి, శివ స్తోత్రం, శివార్చన, పుష్పాభిషేకం, హారతి, భజన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వివిధ గ్రామాల నుండి భారీగా శివ స్వాములు పాల్గొన్నారు. శివనామ స్మరణ మార్మోగింది. ఈ కార్యక్రమంలో శివభక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## వీరశైవ లింగాయత్, లింగ బలిజ సమాజం

# సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా మహాదేవుని శ్రీనివాస్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01(ప్రభాత ఉదయం):**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో వీరశైవ లింగాయత్ సమాజం భవనంలో జిల్లా సమావేశం ఆదివారం జరిగింది.ఈ సమావేశం లో జిల్లా, పట్టణ నూతన కమిటీ లను జిల్లా గౌరవాధ్యక్షులు భద్రప్ప ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికలలో గౌరవ జిల్లా అధ్యక్షులుగా ఆకుల భద్రప్ప, జిల్లా అధ్యక్షుడిగా మహాదేవుని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆకుల ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడి గా నరుకుల శివప్ప, లు . జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల, ప్రతినిధుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. లఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ పదవి అనేది ఒక బాధ్యతని జిల్లాలోని అన్ని వర్గాలను కలుపుకొని జిల్లా సమాజం అభివృద్ధి కోసం పాటుపడతానని, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సిద్దిపేట పట్టణ గౌరవ అధ్యక్షులు శివప్ప, జిల్లా గౌరవాధ్యక్షులు భద్రప్ప సహకారం, పట్టణ కమిటీ సభ్యుల సహకారం, జిల్లాలో ప్రతి ఒక్క వీరశైవుని సహకారంతో సమాజ అభివృద్ధికి పాటుపడతానని, జిల్లా లో రుద్రభూమి ఏర్పాటుకు, బసవ భవనం ఏర్పాటుకు రాష్ట్రంలోని పెద్దల సహకారం తీసుకొని ముందుకు సాగుతానని సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా తన ఎంపికకు సహకరించిన జిల్లాలోని వీరశైవులందరికీ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షులు ఆకుల భద్రప్ప, పట్టణ గౌరవ అధ్యక్షులు నరుకుల శివప్ప, పట్టణ అధ్యక్షులు గౌరీ శంకర్, పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.




## ప్రతి ఒక్కరు ఆనందమయ జీవితాన్ని


# అలవర్చుకోవాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) ఫిబ్రవరి 01 ( ప్రభాత ఉదయం):-**

ప్రతి ఒక్కరూ ఆనంద నగర్ జీవితాన్ని అలవర్చుకోని ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ సిటిజన్ కాలనీ రోడ్ నెంబర్ 7 లో మాచిరాజు మైండ్ కేర్ ఆస్పత్రి ప్రారంభ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, అపోలో ఆసుపత్రి హెచ్ ఓ డి డాక్టర్ అశోక్ పాల్గొని నిర్వాహకులు డాక్టర్ అనుదీప్ సుబ్బారావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందమైన అలవర్చుకొని ఆరోగ్యంగా జీవించాలని చెప్పారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మాచిరాజు అనుదీప్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆందోళన, ఒత్తిడి, డిప్రెషన్, కుటుంబ సమస్యలు ఉంటాయని వాటి నుండి ఉపశమనం పొందడానికి మా క్లినిక్ లో కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. మా యొక్క మైండ్ కేర్ లో సైకియాట్రిక్ కన్సల్టేషన్, వ్యక్తిగత కౌన్సిలింగ్, దంపతుల, కుటుంబ కౌన్సిలింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అభిరామ్,జోగిరాజ్, శ్రీనివాస్, రవీంద్ర, స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, సుభాష్ గౌడ్, వెంకటేష్, ప్రకాష్, వెంకటేష్ గౌడ్, భిక్షపతి రెడ్డి, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లి దయారా వెంకులోని గుట్టలో వెలసిన శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 1(ప్రభాత ఉదయం)**



రాంపల్లి దయారా వెంకులోని గుట్టలో వెలసిన శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి వారికి మాఘ పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం గిరి ప్రదక్షిణ చేయడం అత్యంత శుభప్రదం, ఫలప్రదం, స్వామివారి ఆశీస్సులకు అనుకూలమైన రోజు అని వేదోత్తములైన ఆదిత్య శర్మ, ఆంజనేయ శర్మ, శ్రీనివాస్ శర్మ ల మార్గదర్శనం లో నిర్ణయించబడిన సమయానికి అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి మరియు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుల ఆధ్వర్యంలో హేమాద్రి వెంకటేశ్వర స్వామివారి గిరి ప్రదక్షణ ఘనంగా జరిగింది. హేమాద్రి వెంకటేశ్వర స్వామి సేవలో స్థానిక కీసర పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమాద్రి వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో మోస్తూ అత్యంత భక్తితో స్వామి నామస్మరణతో, భక్తి గీతాలతో, భజన పాటలతో, ఆడుతూ పాడుతూ పునర్నిర్మాణానికి ఇతోధికంగా సహకరిస్తున్న ధర్మదాతలు , రాంపల్లి దయారా గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో గిరిప్రదక్షిణ చేశారు.ఆలయ చైర్మన్ కందాడి హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఇకనుండి ప్రతి మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఉదయం 5.00 గంటలకు గిరి ప్రదక్షణ ఉంటుంది కావున పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి సేవలో పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లు కామసాని బాల్రెడ్డి, గరుగుల మల్లేష్, జాయింట్ సెక్రెటరీ గాడి రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు ద్యాగాల సుధాకర్, వరగంటి నగేష్, బిట్ల గంగ సముద్రం, చొక్కపురం శ్రీరాములు, గురుగుల బాలనర్సింహా, గోక బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను టచ్ చేస్తే

# తెలంగాణ రాష్ట్రం అగ్ని గుండామేవుతుంది

**పదిహేను రోజుల్లో రైతులకు రైతు బంధు ఇవ్వకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ జెండాను ఉండనీయం**

**తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం సరికాదు**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01 (ప్రభాత ఉదయం):**



మాట్లాడుతున్న పల్లా సుందర్ రాంరెడ్డి

ఫోన్ టాపింగ్ విషయంలో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ప్రదాత, తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంతో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు. అందులో భాగంగానే దేవరుప్పుల మండలకేంద్రంలో మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జనగామ సూర్యాపేట రహదారి చౌరస్తా లో నల్ల జెండాలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సిట్ దర్యాప్తు పేరుతో కెసిఆర్ పై రాజకీయ కక్షసాధింపు జరుగుతోందని, కెసిఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ రాష్ట్రమే అగ్ని గుండమే అవుతుందని, తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం సరికాదని, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తానన్నా ఆరు గ్యారెంటీలు అమలుచేసి చూపించండని, అవేమి అమలుచేయకనే మా నాయకుడు కేసీఆర్‌ను టార్గెట్ చేసుకొని సిట్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పదిహేను రోజుల్లో రైతులకు రైతుబంధు రాకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ జెండాను ఉండనీయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి, కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య, సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు, మండల నాయకులు అనంతోజు కృష్ణ మూర్తి, ఏల సుందర్, వంగ అర్జున్, ఆయా గ్రామాల అధ్యక్షులు,బిఆర్ఎస్ సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు

# ప్రజావాణి కార్యక్రమము రద్దు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01(ప్రభాత ఉదయం):**



కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామనిహవెల్లడించారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో నీలం మధు





### టుక్కల్ పోచమ్మ గుడిలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

### కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఆయా వార్డులలో మధు ప్రచారం

### ప్రజల నుంచి అపూర్వ స్పందన

**పటాన్ చెరు ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం):**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ప్రచారంలో పాల్గొన్నారు. అదివారం తన స్వగ్రామం చిట్కుల్ నుంచి మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ఆయన పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ 5,6, వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటిఇంటికి ప్రచారం నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆయన ముందుకు సాగారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీ లను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని దగ్గర చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆయన వివరించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో నిర్లక్ష్యం చేయబడిన అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని నీలం మధు తెలిపారు.నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో ప్రజలకు కావలసిన రోడ్లు, డ్రైనేజీలతో పాటు తాగునీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణాలు మొదలు పెడతామన్నారు. ఈ ప్రాంత ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఈ ప్రాంత అభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ అభ్యర్థి సుంకరి రవీందర్, 5వ వార్డ్ అభ్యర్థి సంగన్నగారి జ్యోతి, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..




## సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి బొల్లారం పోలీస్ స్టేషన్ విలీనంతో

## పెరగనున్న పౌర సేవలు, పెరిగిన పోలీస్ నిఘా

**పటాన్ చెరు, ఫిబ్రవరి 1(ప్రభాత ఉదయం):**

బొల్లారం పోలీస్ స్టేషన్ సైబరాబాద్ జోన్ పరిధిలోకి విలీనం అయిన నేపథ్యంలో బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో పౌర సేవలు, పోలీస్ నిఘా పెరిగింది. జిహెచ్ఎంసి పరిధిలోకి బొల్లారం డివిజన్ చేరిన తొలి రోజుల్లో సంగారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలో ఉన్న బొల్లారం పోలీస్ స్టేషన్ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రావడానికి కొంత సమయం పట్టింది. కొన్ని రోజుల పాటు అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చిన బొల్లారం పోలీస్ స్టేషన్ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వచ్చినప్పటికీ సిబ్బంది కొరతతో పౌర సేవలకు కాస్త ఇబ్బందిగానే ఉంది. కాగా ఇటీవల పూర్తి స్థాయిలో సైబరాబాద్ కమిషనరేట్ జోన్ లోకి వెళ్లి తర్వాత బొల్లారంలో పోలీస్ నిఘా పెరిగింది. ఎస్ఓటి, ఇంటిలిజెన్స్, ట్రాఫిక్, సిసిఎస్ పోలీసుల పర్యవేక్షణతో పాటు, బొల్లారం పోలీసులు ఈ ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే అక్రమ మద్యం, గంజాయి అమ్మకాలపై దృష్టి సారించి కేసులు నమోదు చేయడం జరిగింది. రోజురోజుకూ నిఘా వ్యవస్థను బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు.సిసి కెమెరాల ఏర్పాటు, పర్యవేక్షణ,నిరంతర గస్తీ వ్యవస్థ ను సైబరాబాద్ కమిషనరేట్ పరిధి నుంచి సమీక్షిస్తున్నారు.



## ప్రజలతో నేరుగా చర్చించడం వల్ల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయి:

**మాజీ కౌన్సిలర్ సుమిత్ర సురేష్**

మల్కాజిగిరి, ఫిబ్రవరి 1(ప్రభాత ఉదయం) ప్రజలతో నేరుగా చర్చించడం వల్ల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని

మాజీ కౌన్సిలర్ సుమిత్ర సురేష్ అన్నారు. ఆదివారం వార్డు కమిటీ అధ్యక్షులు భాస్కర రామారావు ,వార్డు కమిటీ సభ్యులారా,కాలనీ వాసులారా, అందరికీ శుభ సాయంత్రం.ఈ సమావేశానికి నన్ను ఆహ్వానించిన వార్డు కమిటీకి తో సమావేశమయ్యారు.ఈ కాలనీలో గత కొంతకాలంగా తాగునీటి సమస్యలు ఉన్నాయని నాకు తెలుసు. ఈ సమయంలో మీరు చూపిన సహనం, సహకారానికి జలమండలి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇండియన్ బ్యాంక్ వైపు నుంచి కొత్త పైప్‌లైన్ రోడ్ క్రాసింగ్ పనులు పూర్తయ్యాయి. ఇది ఈ కాలనీలోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా చేపట్టబడింది. దీని వల్ల నీటి ఒత్తిడి మెరుగుపడి, సరఫరా క్రమబద్ధంగా ఉండే అవకాశం ఉంది.ఈ పరిస్థితిని మా సాంకేతిక బృందం నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఏవైనా సమస్యలు లేదా లీకేజీలు కనిపిస్తే వెంటనే జలమండలి లేదా వార్డు కమిటీకి తెలియజేయాలని కోరుతున్నాను. నీటిని అవసరానికి మించి వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలి.మరోసారి మాజీ కౌన్సిలర్ కి, వార్డు కమిటీ సభ్యులకు , కాలనీ వాసులందరికీ నా ధన్యవాదాలు. అందరం కలిసి పనిచేస్తే ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, క్రమమైన తాగునీటి సరఫరా అందించగలుగుతామన్నారు.



బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసిన దృశ్యం

## కార్మిక,కర్షక, ప్రజావ్యతిరేక బడ్జెట్ : సిఐటియు

### మధ్యతరగతి సామాన్య ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్

### కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను నిరసిస్తూ ప్రతులను దగ్ధం చేసిన సిఐటియు

**పటాన్ చెరు,ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం):**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు కర్షకులకు సామాన్య ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్ అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి పాండురంగారెడ్డి అన్నారు. బడ్జెట్ను నిరసిస్తూ బీరంగూడా లో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికవర్గానికి,రైతాంగానికి, మధ్య తరగతికి,పేదలకు పూర్తిగా వ్యతిరేకమైనదని సిఐటియూ గా దీన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, సాధించుకున్న చట్టాలను తొలగించి, పెట్టుబడిదారులకు అనుకూలంగా లేబర్ కోడ్స్ వచ్చిందని అన్నారు.రిటైర్ అయిన కార్మికులకు, ఉద్యోగులకు కనీస పెన్షన్ ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని,అలాగే రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, లక్షలాదిగా ఖాళీలో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశాలను బడ్జెట్లో విస్మరించిందని ఆరోపించారు.ఇది పూర్తిగా పెట్టుబడుదారులకు,బౌల జాతి సంస్థలకు ఉపయోగపడే బడ్జెట్ తప్ప సామాన్య ప్రజానీకానికి, కార్మిక వర్గానికి, రైతాంగానికి పూర్తి వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు.వెంటనే బడ్జెట్లో మార్పులు చేసి కార్మిక వర్గానికి రైతాంగానికి, సామాన్య ప్రజానీకానికి, మధ్యతరగతి ప్రజలకు,యువతకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నాయిని నర్సింహారెడ్డి, మండల నాయకులు జార్జ్,వెంకటేశ్వరరావు,మని రాజు, నరేంద్ర కుమార్,మూర్తి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌పై సిట్ విచారణను ఖండిస్తూ పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ భారీ నిరసనలు

**పటాన్ చెరు, ఫిబ్రవరి1 (ప్రభాత ఉదయం):**

కెసిఆర్ పై సిట్ విచారణకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు, పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బొల్లారం డివిజన్,ఇంద్రేశం మున్సిపాలిటీల్లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం( సిట్) విచారణను తీవ్రంగా ఖండిస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ,ఇంద్రేశం మున్సిపాలిటీ ఇంచార్జ్ శ్రీనివాస్ యాదవ్,పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి ఆధర్శ్ రెడ్డి , పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్,బి.ఆర్.ఎస్ యూత్ నాయకులు మాణిక్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కేసీఆర్ పై జరుగుతున్న సిట్ విచారణ పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, రైతులు,పేదల సంక్షేమానికి అంకితమైన పాలన అందించిన కేసీఆర్ ని లక్ష్యంగా చేసుకుని, ఆధారంలేని ఆరోపణలతో వేధింపులకు గురి చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కొంతమంది యువకులు, స్థానిక నాయకులు బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ నేతలు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



## రైలు క్రింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**బుద్వేల్, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

ఫలక్నుమా ఉప్పుగూడ రైల్వే స్టేషన్ ల మధ్య కం దికల్ గేట్ వద్ద శనివారం రాత్రి 10:40 నిమిషాలకు రైలు ఢీ కొని ఓ వృద్ధుడు దుర్మరణం చెం దాడు. అతని వివరాలు తెలియరాలేదు. మృతుని వయస్సు 55 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతుని ఒంటిపై పసుపు గీతలు కలిగిన రెడ్ కలర్ టీ షర్టు, బ్లాక్ పాయింట్, వైట్ కలర్ షర్ట్ ఉందన్నారు.

# ప్రజల దృష్టి మారుల్చడానికే సిట్ నోటీసులు

### మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

### కెసిఆర్ కు సెట్ నోటీసులు ఇవ్వడం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు

**కొత్తకోట, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల దృష్టి మార్చడానికే రేవంత్ రెడ్డి కెసిఆర్ పై కక్షపూరితమైన ఆరోపణలను చేస్తూ నోటీసులు, విచారణ అంటూ కాలయాపన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా పట్టణ కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల, మాట్లాడుతూ కెసిఆర్ పై రేవంత్ రెడ్డి రాజకీయ కక్షలకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ రాజకీయాలు ఇక పని చేయవని ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలలో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని చెప్పారు. ఎన్ని కుట్రపూరితమైన కేసులు పెట్టిన, వచ్చేది బి ఆర్ఎస్ ప్రభుత్వమే అనని విచారణలో కేసీఆర్ గారు పాల్గొని కడిగిన ఆణిముత్యం లాగా వస్తారని ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, పి విశ్వేశ్వర్, చెన్నకేశవరెడ్డి, అయ్యన్న, గాడిల ప్రశాంత్, ప్రేమ దానం, కొండారెడ్డి, కిరణ్ కుమార్, షేక్ వహీద్, తదితరులు పాల్గొన్నారు.



# పార్కు స్థలాన్ని కాపాడి ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పరచి అందుబాటులోకి తీసుకురావాలి

## మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టిన మహేందర్, లోకేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ ఆంజనేయ నగర్, రోడ్ నెంబర్--9 లో ఉన్న పార్కు స్థలాన్ని కాపాడుతూ కాలనీ ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేయాలని కోరుతూ ఆంజనేయ నగర్ సభ్యులు మహేందర్, లోకేష ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని, దీక్ష చేస్తున్న ఆంజనేయ నగర్ కాలనీ వాసులకు సంఘీభావం తెలుపుతూ స్వయంగా దీక్షలో కూర్చున్నారు. అనంతరం సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి పార్కు స్థల ప్రాధాన్యతను, కాలనీ ప్రజల అవసరాలను వివరించి సమస్యను పరిష్కరించే దిశగా గట్టి ప్రయత్నం చేశారు. స్పందించిన అధికారులు పార్కు అభివృద్ధి పనులు త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు.అధికారుల హామీ నేపథ్యంలో దీక్ష చేపట్టిన మహేందర్, లోకేష్ తో పాటు ఇతర కాలనీ సభ్యులు పరస్పర చర్చల అనంతరం రాజేశ్వరరావు, మహేందర్, లోకేష్ కు కొబ్బరి నీళ్లను అందించి నిరాహార దీక్షను విరమింపచేశారు. ప్రజల కోసం పార్కు అభివృద్ధి జరిగే వరకు తమ మద్దతు కొనసాగుతుందని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, మూసాపేట్, బాలాజీ నగర్ డివిజన్ బిజెపి నాయకులు అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, డాకయ్య, మల్లేష్ గౌడ్, జీవన్, శేఖర్ గుప్తా, వినోద్ గౌడ్, ఇ.సాయి, పిట్ల మనోహర్, పండుగ రేణుక తదితరులు పాల్గొన్నారు.



# రూపాయి పతనం ఆందోళనకరం



**భారతీయ రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే మునుపెన్నడూ లేని విధంగా 92.00 కనిష్ట స్థాయికి పడిపోయింది. గురువారం నాటి మార్కెట్ పరిణామాల నేపథ్యంలో డాలర్‌కు పెరుగుతున్న డిమాండ్ అలాగే ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిర పరిస్థితుల వల్ల రూపాయి ఈ స్థాయికి చేరుకుంది. 2026 సంవత్సరపు తొలి విధాన సమీక్షా సమావేశంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పులు చేయకపోవడంతో డాలర్ ఇండెక్స్ నాలుగున్నర ఏళ్ల కనిష్ట స్థాయి నుండి ఒక్కసారిగా పుంజుకుంది. దీని ప్రభావం ఇతర దేశాల కరెన్సీలపై పడటంతో పాటు భారతీయ రూపాయి కూడా తీవ్ర ఒత్తిడికి లోనైంది. అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్ బలపడటం అలాగే ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడుల వైపు మొగ్గు చూపడం వల్ల రూపాయి విలువ నిరంతరం క్షీణిస్తూ వస్తోంది.**

గురువారం విడుదలైన ఆర్థిక సర్వే 2025-26 నివేదిక రూపాయి బలహీనతపై లోతైన విశ్లేషణను అందించింది. రూపాయి ప్రస్తుత స్థితిని ఇది ఒక వైచిత్రంగా అభివర్ణించింది. సాధారణంగా దేశీయ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడు కరెన్సీ స్థిరంగా ఉండాలి. అయితే ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి రాజ్యమేలుతుండటంతో దేశీయ ఆర్థిక మూలాలు బలంగా ఉన్నా సరే కరెన్సీ స్థిరత్వాన్ని కాపాడుకోవడం కష్టతరంగా మారింది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న ఆందోళనకర పరిస్థితుల వల్ల దేశీయ పునాదులకు తగిన ప్రతిఫలం లభించడం లేదని ఈ సర్వే స్పష్టం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న ద్రవ్య విధానాలు అలాగే భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మన రూపాయిపై భారంగా మారాయి.

ఆర్థిక సర్వే గణాంకాల ప్రకారం 2025 ఏప్రిల్ ఒకటి నుండి 2026 జనవరి 22 మధ్య కాలంలో రూపాయి విలువ సుమారు 6.5 శాతం క్షీణించింది. ఈ కాలంలో ప్రపంచవ్యాప్తంగా అత్యంత పేలవమైన పనితీరు కనబరిచిన కరెన్సీలలో రూపాయి ఒకటిగా నిలిచింది. రూపాయి పతనం జపాన్ యెన్ క్షీణతతో పోల్చదగ్గ స్థాయిలో ఉంది. యెన్ సుమారు 5.5 శాతం విలువ కోల్పోగా రూపాయి అంతకంటే ఎక్కువగానే నష్టపోయింది. ఇతర ఆసియా కరెన్సీలైన ఫిలిప్పీన్ పెసో అలాగే ఇండోనేషియా రూపయ్యాతో పోల్చినప్పుడు భారత రూపాయి పతనం చాలా ఎక్కువగా ఉంది. మన పొరుగు దేశాల కరెన్సీలు కొంతవరకు స్థిరత్వాన్ని కనబరిచినప్పటికీ రూపాయి మాత్రం అంతర్జాతీయ విపణిలో డాలర్ ధాటికి తట్టుకోలేకపోయింది.

రూపాయి విలువ ఇలా పడిపోవడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై అనేక ప్రభావాలు ఉంటాయి. ముఖ్యంగా మనం దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతాయి. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం ప్రధానంగా దిగుమతులపైనే ఆధారపడుతుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం వల్ల పెట్రోల్ అలాగే డీజిల్ ధరలు పెరిగి రవాణా ఖర్చులు భారమవుతాయి. ఇది నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీసి సామాన్య ప్రజల జీవన ప్రమాణాలపై ప్రభావం చూపుతుంది. మరోవైపు ఎగుమతిదారులకు ఇది కొంత మేర ప్రయోజనం కలిగించినా దిగుమతులపై ఆధారపడే ఉత్పాదక రంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుంది. విదేశీ విద్య కోసం వెళ్లే విద్యార్థులకు అలాగే విదేశీ పర్యటనలు చేసే వారికి కూడా ఇది అదనపు భారాన్ని మిగిలిస్తుంది.



**అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరల హెచ్చుతగ్గులు అలాగే విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడం కూడా రూపాయి క్షీణతకు కారణమవుతున్నాయి. అమెరికా వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పుడు పెట్టుబడిదారులు భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి తమ నిధులను వెనక్కి తీసుకుని అమెరికా బాండ్లలో పెట్టుబడి పెడతారు. దీనివల్ల డాలర్‌కు డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ తన విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఉపయోగించి రూపాయి పతనాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలించకపోవడం పెద్ద సవాలుగా మారింది. రాబోయే రోజుల్లో ప్రపంచ ద్రవ్యోల్బణం అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకోబోయే నిర్ణయాలపైనే రూపాయి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.**

దేశీయంగా పారిశ్రామిక ఉత్పత్తిని పెంచడం అలాగే విదేశీ పెట్టుబడులను మరింతగా ఆకర్షించడం ద్వారా రూపాయి స్థిరత్వాన్ని కాపాడుకోవచ్చు. ప్రస్తుత ఆర్థిక సర్వే సూచించినట్లుగా కేవలం దేశీయ మూలాలు బలంగా ఉంటే సరిపోదు అంతర్జాతీయంగా ఎదురయ్యే ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకునేలా మన విధానాలు ఉండాలి. రూపాయి విలువ పతనం అనేది కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైన సమస్య కాకపోయినా ఇతర ఆసియా దేశాల కంటే ఎక్కువగా నష్టపోవడం ఆందోళన కలిగించే అంశం. ప్రభుత్వం అలాగే రిజర్వ్ బ్యాంక్ సమన్వయంతో పనిచేసి రూపాయి విలువను స్థిరపరచడానికి దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించాలి.



# ఘనంగా వెంకటపతి రాజు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మిత్రుడు వి. వెంకటపతి రాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మ దిన వేడుకలు సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి వెంకటపతి రాజుకు కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ నిండా నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో, ఆరోగ్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగ్గ ఉండాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జి నర్సింగ్ రావు, సూర్యనారాయణ, జి ప్రసాద్, లక్ష్మణ్, గణేషు, సుధాకర్ రెడ్డి, రమేష్, అఖిల్, సురేష్, మురళి తదితరులు పాల్గొని వెంకట్ రాజు కి శుభాకాంక్షలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని

# పనిచేస్తే పదవులు తమ దగ్గరికే వస్తాయి

## బిఆర్ఎస్ నాయకుడు మోటేపల్లి రంగమ్మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

## పార్టీ కండువాను కప్పి సాధారణంగా ఆహ్వానించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాత ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకుడు మోటేపల్లి రంగమ్మోహన ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో సుమారు 200 మంది కార్యకర్తలు బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తే పదవులు వాటి అంతటవే వస్తాయి అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుంటే కాంగ్రెస్ లోకి జరుగుతున్న ఈ వలసలు శుభ పరిణామం అన్నారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. అంతకుముందు రంగమోహన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ప్రభుత్వ కళాశాల నుంచి కెపిహెచ్బి బస్టాండ్ వరకు పార్టీ కార్యకర్తలతో పెద్ద ఎత్తున ద్విచక్ర ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, రేవంత్ రెడ్డి జిందాబాద్, బండి రమేష్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గతంలో ప్రతిపక్షంలో ఎమ్మెల్యే ఎంపీలు ఉంటే ఆ నియోజకవర్గ అనాధగా మారేది: రజిత పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ డివిజన్ ) ఫిబ్రవరి 01 ( ప్రభాత ఉదయం ):**

గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రతిపక్షంలో ఉంటే ఆ నియోజకవర్గాలు అనాధగా మారేవని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయేదని గుర్తు చేశారు . కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అందుకు ఉదాహరణ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యే లేడు, ఎంపీ లేడు అయినా అన్న నియోజకవర్గంలో ఇబ్బంది ఉంది అని అడగ్గానే సీఎం రేవంతన్న నిధులు ఇస్తున్నారని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతీ గల్లీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేపట్టామని అన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు గతంలో జరుగలేదని చెప్పారు. పార్టీ ఏదైతే ఏంది, వారంతా నా ప్రజలు ఈ తెలంగాణ బిడ్డలు, ఈ నగర వాసులు వాళ్ళకు పనులు కావాలి, సంక్షేమ ఫలాలు అందాలి, పార్టీలతో రాజకీయం ఎన్నికలప్పుడు చేద్దాం ఇప్పుడంతా అభివృద్ధి ఆలోచనే అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన భరోసా అని ఆమె తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608